క్లుప్తంగా

ఉమాసోమేశ్వరుల కల్యాణ వైభోగం



తిరువీధి ఉత్సవంలో పార్వతీపరమేశ్వరులు

మురళీనగర్: జీవీఎంసీ 49వ వార్డు సత్యానగర్–1లో వెలసిన ఉమా సోమేశ్వర స్వామి కల్యాణోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. వేకువజాము నుంచి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ కార్యనిర్వహణాధికారి ఎస్‌వీఎస్ఎస్ మూర్తి పర్యవేక్షణలో అర్చకుడు కామేశ్వరశర్మ ఆధ్వర్యంలో శాస్త్రోక్తంగా కల్యాణం జరిగింది. వివిధ ప్రాంతాల నుంచి భక్తులు తరలివచ్చి తిలకించారు. సాయంత్రం పార్వతీ పరమేశ్వరుల ఉత్సవ విగ్రహాలతో తిరువీధి ఉత్సవం నిర్వహించారు. స్థానికులు దర్శించుకుని నైవేద్యాలు సమర్పించుకున్నారు.

పెన్సిల్ పౌచెస్ తయారీపై శిక్షణ



శిక్షణలో పాల్గొన్న మహిళలతో లలితారెడ్డి

మురళీనగర్: మాధవధార మహిళా వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో మురళీనగర్‌లో మహిళలకు నిర్వహిస్తున్న వేసవి ఉచిత శిక్షణ శిబిరంలో భాగంగా పెన్సిల్ పౌచెస్ తయారీపై శిక్షణ ఇచ్చారు. క్లబ్ అధ్యక్షురాలు సత్తి లలితారెడ్డి పర్యవేక్షణలో శిక్షకురాలు సుగుణ స్థానిక మహిళలకు వివిధ మోడల్స్‌లో జ్యూట్ బ్యాగుల తయారీ, పెన్సిల్ పౌచెస్ తయారీకి అవసరమైన సాంకేతిక నైపుణ్యాలను తెలియజేశారు. క్లాత్ కటింగ్, జిప్‌ల అమరిక వంటి ప్రధాన అంశాలను ప్రయోగాత్మకంగా వివరించి మహిళలతో సాధన చేయించారు. మహిళలు తయారు చేసిన పెన్సిల్ పౌచెస్‌ను శుక్రవారం ప్రదర్శించారు. క్లబ్ కార్యదర్శి సీహెచ్.లక్ష్మి, మహిళలు పాల్గొన్నారు.

యువతి అదృశ్యం



నాగమణి

తాటిచెట్లపాలెం: విశాఖ రైల్వేస్టేషన్‌లో తూర్పు గోదావరి జిల్లాకు చెందిన యువతి అదృశ్యమైనట్లు గవర్నమెంట్ రైల్వే పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు నమోదైంది. జీఆర్పీ పోలీసులు తెలిపిన వివరాలిలా.. తూర్పు గోదావరి జిల్లా తొండంగి గ్రామానికి చెందిన మదాడ నాగమణి అనే యువతి ఇంట్లో చెప్పకుండా గురువారం తొండంగి నుంచి బయల్దేరి విశాఖపట్నం రైల్వేస్టేషన్‌లో దిగింది. అక్కడ నుంచి మూడో నంబర్ గేట్ నుంచి బయటకు వచ్చినట్లు యువతి తన బంధువులకు సమాచారమిచ్చింది. వారు నాగమణి తండ్రికి విషయం తెలియజేశారు. అప్పటి నుంచి వెతికినా ఫలితం లేకపోవడంతో శుక్రవారం విశాఖ రైల్వేస్టేషన్‌లో రైల్వే పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈమె బిస్కట్ కలర్ చుడీదార్ ధరించిందని, చామనచాయ రంగులో, సన్నగా ఉంటుందని తెలిపారు. జీఆర్పీ సీఐ ధనుంజయనాయుడు ఆదేశాలతో ఎస్ఐ జి.శ్రీనివాసరావు కేసు దర్యాప్తు చేస్తున్నారు. యువతి ఆచూకీ తెలిసిన వారు రైల్వే పోలీసులకు స్వయంగా గానీ లేదా 94406 27547, 98664 13487 నంబర్లలో గాని తెలియజేయాలని ఎస్ఐ శ్రీనివాసరావు కోరారు.

మురళీనగర్ పోస్టాఫీస్‌ను కొనసాగించాలి

మురళీనగర్: మురళీనగర్‌లోని పోస్టాఫీస్ తరలింపును తక్షణమే నిలిపివేయాలని మురళీనగర్ రెసిడెన్సియల్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు సనపల వరప్రసాద్ డిమాండ్ చేశారు. తమ అసోసియేషన్ కోరిక మేరకు మురళీనగర్ రామాలయం వద్ద 15 ఏళ్ల కిందట పోస్టాఫీస్‌ను ఏర్పాటు చేశారని గుర్తుచేశారు. అద్దె భవనం ఖాళీ చేయడం ద్వారా దీన్ని ఇండస్ట్రియల్ ఎస్టేట్‌లోని కార్యాలయానికి తరలిస్తున్నారని చెప్పారు. మురళీనగర్ పరిసర ప్రాంతాల నుంచి జాతీయ రహదారిని దాటుకొని ఇండస్ట్రియల్ ఎస్టేట్‌లోకి వెళ్లడం వృద్ధులు, మహిళలకు ఇబ్బందిగా మారుతుందన్నారు. ప్రజల అవసరాలు, ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని మురళీనగర్‌లోనే వేరే చోట పోస్టాఫీస్‌ను కొనసాగించాలని కోరారు.

జగనన్న పాలనలో మహిళలకు పెద్దపీట

- వైఎస్సార్‌సీపీ ఉత్తర నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కె.కె.రాజు
- మహిళా విభాగం ఆధ్వర్యంలో ఉత్సాహంగా ఎన్నికల ప్రచారం



ప్రచారంలో కరపత్రం అందిస్తున్న కె.కె.రాజు



వైభవ వేంకటేశ్వర స్వామి ఆలయం బయట కొబ్బరికాయలు కొడుతున్న ఎమ్మెల్యే అభ్యర్థి కె.కె.రాజు, చొక్కాకుల వెంకటరావు, అల్లు శంకరరావు, మహిళా నాయకులు

మద్రిపాలెం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మహిళలకు పెద్దపీట వేసి, మహిళా పక్షపాతిగా నిలిచారని వైఎస్సార్‌సీపీ ఉత్తర నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కె.కె.రాజు అన్నారు. 49వ వార్డు ఎన్‌జీజీవోస్ కాలనీలోని వైభవ వేంకటేశ్వర స్వామి ఆలయంలో శుక్రవారం స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయం బయట జై జగన్ నినాదాలు చేస్తూ కొబ్బరికాయలు కొట్టారు. అనంతరం వైఎస్సార్‌సీపీ మహిళా విభాగం నగర ప్రధాన కార్యదర్శి ఎం.లక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొని ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. ఈ సందర్భంగా కె.కె.రాజు మాట్లాడుతూ సీఎం జగన్ పాలనలో మహిళలకు పూర్తి స్వేచ్ఛతోపాటు రక్షణ ఏర్పడిందన్నారు. ఎన్నికల వేళ దర్శనమిస్తున్న టీడీపీ–జనసేన–బీజేపీ కూటమి నాయకులు ఇన్నాళ్లు ఏమయ్యారని ప్రశ్నించారు. మహిళలను అవహేళన చేస్తూ, వలంటీర్లను కించపరుస్తూ ఏం సాధించారని మండిపడ్డారు.

కె.కె.రాజు గెలుపు తథ్యం

వైఎస్సార్‌సీపీ రాష్ట్ర మహిళా నాయకురాలు పేడాడ రమణికుమారి మాట్లాడుతూ ఎక్కడా లేని విధంగా నియోజకవర్గంలో ఇంత అభివృద్ధి చేస్తే.. చేయలేదనడం ప్రతిపక్షాలకు కళ్లు కనిపించడం లేదనడానికి నిదర్శనమన్నారు. మహిళలకు ఆర్థికాభివృద్ధితో పాటు సమాజంలో గౌరవప్రదమైన పదవులు ఇవ్వడం ఇంతవరకూ ఏ ప్రభుత్వంలోనూ జరగలేదని, అది ఒక్క సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే సాధ్యమైందన్నారు. ఉత్తర నియోజకవర్గంలో కె.కె.రాజు గెలుపును ఎవరూ ఆపలేరన్నారు. ఐదేళ్లలో టీడీపీ ఎమ్మెల్యే కనీసం మొహం కూడా ప్రజలకు చూపించలేదని, ఎమ్మెల్యే కాకపోయినా కె.కె.రాజు ఇన్నాళ్లుగా ప్రజల్లోనే ఉన్నారన్నారు. కార్యక్రమంలో వీకేపీసీపీఐఆర్ చైర్మన్, ఉత్తర ఎన్నికల పరిశీలకుడు చొక్కాకుల వెంకటరావు, డిప్యూటీ ఫ్లోర్ లీడర్, 49వ వార్డు కార్పొరేటర్ అల్లు శంకరరావు, మహిళా నాయకులు పీలా ఉమారాణి, అడ్డాల కృపాజ్యోతి, కార్పొరేటర్లు వావిలపల్లి ప్రసాద్, కంటిపాము కామేశ్వరి, జేసీఎస్ మండల కన్వీనర్లు, ఇన్‌చార్జ్‌లు, వార్డు అధ్యక్షులు, సీనియర్ మహిళా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ విజయానికి కృషి చేయండి



మాట్లాడుతున్న ఉత్తర ఎమ్మెల్యే అభ్యర్థి కె.కె.రాజు



ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న మహిళలు

సీతంపేట: రానున్న ఎన్నికల్లో ప్రజలను సమన్వయ పరుస్తూ వైఎస్సార్‌సీపీ గెలుపునకు పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా కృషి చేయాలని పార్టీ ఉత్తర నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కె.కె.రాజు పిలుపునిచ్చారు. 25వ వార్డు కార్పొరేటర్ సారిపిల్లి గోవింద్ ఆధ్వర్యంలో శుక్రవారం సీతంపేట రాధాకృష్ణ ఆలయం వద్ద నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో ఆయన పాల్గొని, పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలతో సమీక్షించారు. ఈ సందర్భంగా కె.కె.రాజు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో సంక్షేమానికి పెద్దపీట వేస్తూ అన్ని వర్గాల ప్రజలకు మేలు చేశారన్నారు. దీంతో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ పాలనపై ప్రజల్లో మంచి అభిప్రాయం నెలకొందని చెప్పారు. ఎన్నికల ప్రచారానికి ప్రతి వార్డులో, ప్రతి చోట ప్రజల నుంచి మంచి ఆదరణ లభిస్తోందన్నారు. ఐదేళ్లలో ప్రభుత్వం చేపట్టిన సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించి పార్టీ విజయానికి ప్రతి ఒక్కరూ శ్రమించాలని కోరారు.

కార్యక్రమంలో వీకేపీసీపీఐఆర్ చైర్మన్, ఉత్తర ఎన్నికల పరిశీలకుడు చొక్కాకుల వెంకటరావు, ఫ్లోర్ లీడర్, ఉత్తర ఎన్నికల పరిశీలకుడు బాణాల శ్రీనివాసరావు, పార్టీ యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు ఆళ్ల శివగణేష్, సింహాచలం దేవస్థానం ట్రస్ట్ బోర్డు మెంబర్ సంపంగి శ్రీనివాసరావు, మండల కన్వీనర్ మురళీకృష్ణారెడ్డి, మండల ఉపాధ్యక్షుడు భోగవిల్లి గోవింద్, సీతంపేట గ్రామ సంఘం అధ్యక్షుడు బోర ఈశ్వరరావు, రాష్ట్ర యాదవ సంఘం కార్యదర్శి గొంప అప్పారావు, కనకమహాలక్ష్మి దేవస్థానం పాలక మండలి సభ్యులు సానబోయిన సురేష్, డైరెక్టర్ వెంపటాపు నూకరాజు, స్థానిక నాయకులు సన్నీ, పోతిబంతి హరికృష్ణ, వెంకటరావు, సారిపిల్లి గంగరాజు, సారిపిల్లి సంతోష్, వియ్యపు సంతోష్, స్వర్ణపూడి సత్యనారాయణ, మహిళలు పాల్గొన్నారు.

ముస్లింల ఆదరణ మరువలేనిది

సీతంపేట: జీవీఎంసీ 44వ వార్డు అక్కయ్యపాలెం పెద్దూరు మసీదు వద్ద రంజాన్ ఉపవాస దీక్షలను పురస్కరించుకుని స్థానిక ముస్లింలు శుక్రవారం వేకువజామున ఏర్పాటు చేసిన సేహరి విందులో వైఎస్సార్‌సీపీ ఉత్తర నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కె.కె.రాజు పాల్గొని దావత్‌ను ప్రారంభించారు. కాసేపు ముస్లింలతో ముచ్చటించారు. ఈ సందర్భంగా కె.కె.రాజు మాట్లాడుతూ రంజాన్ మాసం నెల రోజుల పాటు అకుంఠిత దీక్షతో, కఠోరమైన ఉపవాస దీక్షలు చేయడం అభినందనీయమన్నారు. ముస్లింల ఆదరణ మరువలేనిదన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటేసి తన గెలుపునకు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో ఉత్తర ఎన్నికల పరిశీలకుడు, ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాసరావు, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి ఐ.హెచ్.ఫరూఖీ, 53వ వార్డు కార్పొరేటర్ బర్కత్ అలీ, షేక్ బాబ్జి, నాయకులు హబీబ్, యాసిన్, బషీర్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.



సేహరి విందులో పాల్గొని మాట్లాడుతున్న ఉత్తర ఎమ్మెల్యే అభ్యర్థి కె.కె.రాజు

బాధ్యతగా ఎన్నికల విధులు



అధికారులకు సూచనలిస్తున్న ఆర్వో అఖిల

సీతమ్మధార: సీతమ్మధార అర్బన్ తహసీల్దార్ కార్యాలయంలో శుక్రవారం సెక్టార్ అధికారులు, రూట్ ఆఫీసర్లు, సూపర్‌వైజర్లతో ఉత్తర నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, డిప్యూటీ కలెక్టర్ డి.అఖిల సమావేశం నిర్వహించారు. నియోజకవర్గంలోని పోలింగ్ కేంద్రాల్లో 85 ఏళ్ల వయసు దాటిన వృద్ధులు, దివ్యాంగులకు సంబంధించి పోస్టల్ బ్యాలెట్‌పై పలు సూచనలిచ్చి, వివరాలు సేకరించాలని ఆమె ఆదేశించారు. పీవోలు, ఏపీవోలకు ఈ నెల 10, 12 తేదీల్లో రెండు రోజుల పాటు శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. ఎన్నికల విధి నిర్వహణలో పాటించాల్సిన జాగ్రత్తలను వివరించారు. ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని, ఎటువంటి అలసత్వం ఉండకూడదని, పోలింగ్ కేంద్రాల్లో అన్ని మౌలిక సదుపాయాలు ఉండేలా చూసుకోవాలని ఆర్వో అఖిల సూచించారు. కార్యక్రమంలో తహసీల్దార్ జి.శ్రీరాంమూర్తి, ఎన్నికల డిప్యూటీ తాహసీల్దార్ కోరాడ రామలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

కె.కె.రాజును గెలిపిస్తాం



ఫ్రైడ్ రైస్ చేస్తూ ప్రచారం సాగిస్తున్న వైఎస్సార్‌సీపీ ఉత్తర ఎమ్మెల్యే అభ్యర్థి కె.కె,రాజు

సీతమ్మధార: జీవీఎంసీ 24వ వార్డు నక్కవానిపాలెంలో శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించిన వైఎస్సార్‌సీపీ ఉత్తర నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కె.కె.రాజుకు స్థానికులు బ్రహ్మరథం పట్టారు. కార్పొరేటర్ సాడి పద్మారెడ్డితో కలిసి ఆయన ప్రతి ఇంటికీ వెళ్లి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి తనను గెలిపించాలని కోరారు. అక్కడి ఫాస్ట్‌ఫుడ్ షాపులో నూడిల్స్, ఫ్రైడ్ రైస్ చేశారు. చిన్నారులను ఎత్తుకొని ఆడించారు. కె.కె.రాజును గెలిపించుకుంటామని వార్డు ప్రజలు నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉత్తర నియోజకవర్గంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ కుల, మతాలు, పార్టీలు చూడకుండా సంక్షేమ పథకాలు అందించామన్నారు. రెండో సారి ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని, ఎమ్మెల్యేగా తనను గెలిపించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో జేసీఎస్ కన్వీనర్ కర్రి మురళీకృష్ణారెడ్డి, దల్లి రామకృష్ణారెడ్డి, వార్డు అధ్యక్షుడు గుడ్ల అశోక్‌రెడ్డి, నీలాపు కామేశ్వరరెడ్డి, గుజ్జు లోకేష్‌రెడ్డి, నక్క ప్రకాష్‌రెడ్డి, మధు, నక్క కన్నారెడ్డి, లావణ్య, గుజ్జు నానాజీ రెడ్డి, గుడ్ల రామిరెడ్డి, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

రైల్వే స్టేషన్‌లో గుర్తు తెలియని వ్యక్తి మృతి

తాటిచెట్లపాలెం: విశాఖ రైల్వే స్టేషన్ ప్లాట్‌ఫాం నంబర్ 4లో శుక్రవారం గుర్తు తెలియని వ్యక్తి మరణించాడు. జీఆర్పీ ఇన్‌స్పెక్టర్ ఆదేశాలతో ఎస్ఐ జి.శ్రీనివాసరావు కేసు నమోదు చేశారు. జీఆర్పీ సిబ్బంది తెలిపిన వివరాలిలా.. శుక్రవారం రాత్రి 9 గంటల సమయంలో రైల్వే స్టేషన్ ప్లాట్‌ఫాం నంబర్ 4లో గుర్తు తెలియని వ్యక్తి మరణించి ఉన్నట్లు రైల్వే భద్రతా దళం సిబ్బంది గుర్తించి జీఆర్పీ సిబ్బందికి సమాచారం అందించారు. మృతుడి వయసు సుమారు 50–55 ఏళ్లు, ఎత్తు 5.3 అడుగులు, శరీరం నలుపు రంగులో ఉండి, నీలం రంగు టీ షర్ట్, బ్రౌన్ కలర్ ప్యాంట్ ధరించి ఉన్నాడు. ఇతడి వద్ద ఏ విధమైన ఆధారాలు లేవు. మృతుడి గురించి ఎవరికైనా తెలిస్తే విశాఖ రైల్వేస్టేషన్‌లోని రైల్వే పోలీసులకు గానీ 94406 27547, 98664 13487ల్లో తెలపాలని ఎస్ఐ శ్రీనివాసరావు కోరారు.

రైల్వే ట్రాక్‌పై మరొకరు..

మద్రిపాలెం రైల్వేస్టేషన్ సమీపంలో రైల్వే ట్రాక్‌పై శుక్రవారం గుర్తు తెలియని వ్యక్తి మరణించినట్లు జీఆర్పీ పోలీసులు గుర్తించారు. అతని వయసు సుమారు 40 నుంచి 45 ఏళ్లు, ఎత్తు సుమారు 5.7 అడుగులు, చామనచాయ రంగులో ఉన్నట్లు తెలిపారు. తెలుపు రంగుపై నలుపు ఆరెంజ్ గుర్తులు గల షర్ట్, నలుపు ఆరెంజ్ రంగు ప్యాంట్ ధరించి ఉన్నట్లు చెప్పారు. ఛాతీ కుడి భాగంలో(Sruthi) అనే పేరు గల పచ్చబొట్టు ఉంది. ఎస్ఐ వి.బాలాజీరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. అతని ఆచూకీ తెలిస్తే రైల్వే పోలీసులకు స్వయంగా గానీ లేదా 96661 22722, 94406 27547 నంబర్లలో తెలియజేయాలని ఎస్ఐ కోరారు.

ప్రజలతో మమేకం కండి

సీతమ్మధార: జీవీఎంసీ 24వ వార్డు నక్కవానిపాలెంలో కార్పొరేటర్ సాడి పద్మారెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం వైఎస్సార్‌సీపీ వార్డు కార్యాలయాన్ని పార్టీ ఉత్తర నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కె.కె.రాజు ప్రారంభించారు. ముందుగా పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక ప్రజల సమస్యలు తెలుసుకొని వారితో మమేకం కావాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సహకారంతో ఉత్తర నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధిని ప్రజలకు వివరించారు. పార్టీ విజయానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వీకేపీసీపీఐఆర్ చైర్మన్, ఉత్తర ఎన్నికల పరిశీలకులు చొక్కాకుల వెంకటరావు, బాణాల శ్రీనివాసరావు, వీఎంఆర్‌డీఏ చైర్మన్ సనపల చంద్రమౌళి, జేసీఎస్ మండల అధ్యక్షులు జీవీ రమణి, జేసీఎస్ కన్వీనర్ కర్రి మురళీకృష్ణ రెడ్డి, కార్పొరేటర్ శశికళ, దల్లి రామకృష్ణారెడ్డి, లావణ్య, వార్డు అధ్యక్షుడు గుడ్ల అశోక్‌రెడ్డి, పార్టీ నాయకులు పాల్గొన్నారు.



24వ వార్డులో వైఎస్సార్‌సీపీ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న కె.కె.రాజు

నేడు వాకర్స్ క్లబ్ సమావేశం

మురళీనగర్: మురళీనగర్ వాకర్స్ క్లబ్ సర్వసభ్య సమావేశం వాకర్స్ పార్కు ప్రాంగణంలో శనివారం సాయంత్రం 6 గంటలకు నిర్వహిస్తామని క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు పల్లా చంద్రమౌళి, పి.చెల్వారాజు ఒక ప్రకటనలో తెలిపారు. నూతన సభ్యుల ప్రమాణ స్వీకారం జరుగుతుందన్నారు.

బాబు వ్యాఖ్యలపై ఆర్యవైశ్యుల మండిపాటు

- తక్షణమే క్షమాపణ చెప్పాలని డిమాండ్

గోపాలపట్నం: ఆర్యవైశ్యులపై రావులపాలెంలో చంద్రబాబు నాయుడు చేసిన వ్యాఖ్యలకు నిరసనగా శుక్రవారం గోపాలపట్నం బంక్ జంక్షన్ వద్ద ఆర్యవైశ్యులు ఆందోళన నిర్వహించారు. ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ గుణిశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ కిరాణా షాపుల్లో గంజాయి అమ్ముతున్నారని అనడం చాలా దారుణమన్నారు. నిజాయితీగా వ్యాపారాలు చేస్తున్న తమపై రాజకీయ లబ్ధి కోసం అబాండాలు వేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో ఒక్క ఆయన సామాజిక వర్గమే నిజాయితీ పరులనే దుర్మార్గపు ఆలోచనతో చంద్రబాబు ఉన్నారని మండిపడ్డారు. ఆర్యవైశ్యులను ఏనాడూ ఆదరించని బాబుకు తమ గురించి మాట్లాడే హక్కులేదని అన్నారు. ఆయన వ్యాఖ్యలను ఉపసంహరించుకుని క్షమాపణ చెప్పకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఆయన దుర్మార్గపు ఎత్తుగడని చిత్తు చేసి పార్లమెంట్, అసెంబ్లీ నియోజకవర్గాల్లో చిత్తుగా ఓడించి తీరుతామన్నారు. కార్యక్రమంలో పశ్చిమ వాణిజ్య విభాగం క్లస్టర్ అధ్యక్షుడు ఉండ్రాళ్ల ప్రకాశరావు, బండారు శ్రీనివాసరావు, గుణేశ్వరరావు, వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

సీతమ్మధార రైతుబజార్‌లో ఫ్రూట్స్ స్టాళ్ల ఏర్పాటు



కొత్త పండ్ల స్టాల్ వద్ద ఈవో కొండబాబు

సీతమ్మధార: సీతమ్మధార రైతుబజార్‌లో అదనంగా రెండు పండ్ల స్టాళ్లను ప్రారంభించారు. గతంలో ఇక్కడ ఒకటే పండ్ల స్టాల్ ఉండేది. కొత్తగా మరో రెండు ఏర్పాటు చేయడంతో వినియోగదారులకు అన్ని రకాల పండ్లు అందుబాటులోకి వచ్చాయి. ప్రస్తుతం మూడు ఫ్రూట్ స్టాల్స్ ఉన్నాయి. వేసవి కాలం రావడంతో ఆరోగ్యానికి సంబంధించి పలు రకాల పండ్లు అందుబాటులోకి తీసుకొచ్చారు. కార్యక్రమంలో రైతుబజారు ఈవో కొండబాబు, సహాయకుడు సతీష్ పాల్గొన్నారు.

రైతుల స్టాళ్లకు డ్రా

సీతమ్మధార రైతుబజార్‌లోని స్టాళ్లకు ఎస్టేట్ ఆఫీసర్ కొండబాబు ఆధ్వర్యంలో శుక్రవారం డ్రా తీసి రైతులకు టోకెన్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మట్లాడుతూ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు 66 మంది రైతుల స్టాళ్లకు డ్రా తీస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో రైతుబజార్ సహాయకుడు కె.సతీష్, రైతులు పాల్గొన్నారు.

ఘనంగా నూకాంబిక అమ్మవారి ఉత్సవాలు

కంచరపాలెం: జీవీఎంసీ 46వ వార్డు మధుసూదన్ నగర్‌లో శుక్రవారం నూకాంబిక అమ్మవారి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ ఉత్తర నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కె.కె.రాజు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అన్నసమారాధనను ప్రారంభించి భక్తులు అన్నప్రసాదం వడ్డించారు. కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు వి.అమ్మోరు, చొక్కాకుల వెంకటరావు, శివగణేష్, పార్టీ కార్యకర్తలు, ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



అన్నప్రసాదం వడ్డిస్తున్న కె.కె.రాజు

సీతారామాలయ నిర్మాణానికి శంకుస్థాపన

కంచరపాలెం: జీవీఎంసీ 46వ వార్డు కైలాసపురం శాంతినగర్‌లో సీతారాముల చంద్రస్వామి ఆలయ సముదాయ నిర్మాణానికి శుక్రవారం ముఖ్య అతిథి వైఎస్సార్‌సీపీ ఉత్తర నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కె.కె.రాజు శంకుస్థాపన చేశారు. ముందుగా ఆలయ పండితులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఉత్తర ఎన్నికల పరిశీలకుడు చొక్కాకుల వెంకటరావు, సేనాపతి అప్పారావు, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ అల్లు శంకరరావు, కార్పొరేటర్ ప్రసాద్, ఆళ్ల శివగణేష్, బి.గోవింద్, కె.చిన్నా, దూది నరిసింగరావు, కోట రామారావు, కె.లావణ్య తదితరులు పాల్గొన్నారు.

ఆదర్శనీయుడు జగ్జీవన్ రామ్

- స్ఫూర్తి ప్రదాత ఆశయాలను కొనసాగిస్తున్న ముఖ్యమంత్రి జగన్
- వైఎస్సార్‌సీపీ ఉత్తర నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కె.కె.రాజు



అరుంధతినగర్‌లో జగ్జీవన్ రామ్‌కు నివాళులర్పించి మాట్లాడుతున్న కె.కె.రాజు



జగ్జీవన్ రామ్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి కె.కె.రాజు, కార్పొరేటర్లు, పార్టీ శ్రేణులు

సీతమ్మధార: స్వాతంత్ర్య సమరయోధుడు, మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ జీవితం స్ఫూర్తిదాయకమని వైఎస్సార్‌సీపీ ఉత్తర నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కె.కె.రాజు అన్నారు. బాలయ్యశాస్త్రి లేఅవుట్‌లోని పార్టీ కార్యాలయంలో శుక్రవారం జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కె.కె.రాజు మాట్లాడుతూ అత్యంత పేదరికంలో జన్మించిన జగ్జీవన్ రామ్ అకుంఠిత దీక్షతో అత్యున్నత స్థాయికి ఎదిగారన్నారు. దళితుల అభ్యున్నతికి ఎంతగానో పాటుపడ్డారని కొనియాడారు. జగ్జీవన్ రామ్ ఆశయాలను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కొనసాగిస్తున్నారన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాల వారికి 50 శాతం రిజర్వేషన్లు కల్పించిన గొప్ప నాయకుడిగా ప్రజల హృదయాల్లో సుస్థిర స్థానం సంపాదించారన్నారు. ఒక్క ఉత్తర నియోజకవర్గంలోనే 14 వార్డుల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీలకు కార్పొరేషన్ ఎన్నికల్లో ప్రాధాన్యం కల్పించారని చెప్పారు. వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి పనిచేస్తున్న సీఎం వైఎస్ జగన్‌ను రానున్న ఎన్నికల్లో గెలిపించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. వైఎస్సార్‌సీపీ విజయానికి ప్రజలు సహకరించాలని కె.కె.రాజు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో వీకేపీసీపీఐఆర్ చైర్మన్, ఉత్తర ఎన్నికల పరిశీలకులు చొక్కాకుల వెంకటరావు, బాణాల శ్రీనివాసరావు, డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ అల్లు శంకరరావు, స్టాండింగ్ కమిటీ మెంబర్ కంటిపాము కామేశ్వరి, కార్పొరేటర్లు కె.అనిల్‌కుమార్‌రాజు, సాడి పద్మారెడ్డి, ఆళ్ల లీలావతి, పి.ఉషశ్రీ, వి.ప్రసాద్, రెయ్యి వెంకటరమణ, బర్కత్ అలీ, కె.వి.ఎన్.శశికళ, వార్డు అధ్యక్షులు గుజ్జు వెంకటరెడ్డి, నీలి రవి, పైడి రమణ, యువజన విభాగం నాయకులు, జేసీఎస్ మండల అధ్యక్షులు, కన్వీనర్లు, ఇన్‌చార్జులు, పరిశీలకులు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.



ఏపీఈపీడీసీఎల్ కార్పొరేట్ కార్యాలయంలో నివాళులర్పిస్తున్న అధికారులు

విద్యుత్ సంస్థ అధికారుల నివాళి

గురుద్వారా దరి ఏపీఈపీడీసీఎల్ కార్పొరేట్ కార్యాలయంలో బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి అధికారులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఆపరేషన్ డైరెక్టర్ సి.శ్రీనివాసమూర్తి, సంస్థ చీఫ్ జనరల్ మేనేజర్లు ఎం.రామకృష్ణ, ఒ.సింహాద్రి, జె.శ్రీనివాసరావు, బి.రామచంద్ర ప్రసాద్, ఎస్.మసిలమణి, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

మహనీయుల అడుగుజాడల్లో సీఎం జగన్

కంచరపాలెం: దళితుల అభ్యున్నతికి బాబు జగ్జీవన్ రామ్ చేసిన కృషి అభినందనీయమని వైఎస్సార్‌సీపీ ఉత్తర నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కె.కె.రాజు అన్నారు. 47వ వార్డు పెదకొత్తూరు, కప్పరాడ–2, జగ్జీవన్ రామ్‌నగర్ కొండవాలు ప్రాంతాల్లో శుక్రవారం జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కె.కె.రాజు మాట్లాడుతూ మహనీయుల ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. వారి అడుగుజాడల్లో నడుస్తూ పేదల సంక్షేమానికి అహర్నిశలు శ్రమిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ గెలిపించుకునే బాధ్యత మనందరిపై ఉందన్నారు. అనంతరం కప్పరాడలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని కె.కె.రాజు ప్రారంభించి బాటసారులకు మజ్జిగ పంపిణీ చేశారు. కార్పొరేటర్ కె.కామేశ్వరి, అప్పారావు, సుకుమార్, విజయ్, కృపా, సురేష్, తారకేష్, నాగరాజు, నరసింగ్, సాయికుమార్, రమేష్‌కుమార్, లక్ష్మణ్‌కుమార్. అనిల్‌కుమార్, సంఘ సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



కప్పరాడ చలివేంద్రంలో బాటసారులకు మజ్జిగ అందిస్తున్న కె.కె.రాజు



కస్తూరినగర్‌లో జగ్జీవన్ విగ్రహానికి పూలమాల వేస్తున్న డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్

జగ్జీవన్ రామ్‌కు ఘన నివాళి

జీవీఎంసీ 46వ వార్డు కస్తూరినగర్ కమ్యూనిటీ హాల్‌లో అంబేడ్కర్ సేవా సంఘం ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథి జీవీఎంసీ డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్ జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. కె.చిన్నా, ఈశ్వరరావు, కె.లావణ్య, రమణ, దుర్గాభవాని, శ్రీను, నారాయణరెడ్డి, అప్పలరెడ్డి, వరలక్ష్మి, విజయలక్ష్మి, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.